షార్ నూతన డైరెక్టర్‌గా పద్మకుమార్

సూళ్లూరుపేట, జులై 31 ప్రభాతవార్త

సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్) శ్రీహరికోటకు కొత్త డైరెక్టర్‌గా డాక్టర్ ఇఎస్ పద్మకుమార్ నియమితులయ్యారు. ఆయన శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం షార్ డైరెక్టర్‌గా ఉన్న ఆర్యుగం రాజరాజన్‌ను విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి) తిరువనంతపురానికి డైరెక్టర్‌గా బదిలీ చేశారు. డాక్టర్ పద్మకుమార్ బెంగళూరులోని ఇస్రో ఉపగ్రహ కేంద్రంలో కీలక పదవుల్లో పనిచేశారు. అంతరిక్ష పరిశోధనలో ఆయనకు మంచి అనుభవం ఉంది. దీంతో షార్ డైరెక్టర్‌గా ఆయనను నియమించారు. భవిష్యత్‌లో కీలకమైన ప్రయోగాలు శ్రీహరికోట కేంద్రంలో జరగనున్న నేపథ్యంలో పద్మకుమార్‌కు కీలకమైన డైరెక్టర్ బాధ్యతలు అప్పగించారు. ఆయన నాయకత్వంలో మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తారని ఇస్రో వర్గాలు భావిస్తున్నాయి.

అన్నదాత సుఖీభవ ప్రారంభానికి పక్కా ఏర్పాట్లు

- జిల్లాలో 2.11 లక్షల మంది రైతులు అర్హులు
- మొదటి విడతగా రైతు ఖాతాలో రూ.7 వేలు
- సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్

అన్నదాత సుఖీభవ ప్రారంభంపై సిఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

చిత్తూరు, జులై 31 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 2వ తేదీ ప్రారంభం కానున్న అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభానికి పక్కా ఏర్పాట్లు చేపట్టాలని సిఎం నారా చంద్రబాబునాయుడు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సిఎం నారా చంద్రబాబునాయుడు గురువారం రాజధాని అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, వ్యవసాయ శాఖ జెడి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాకు సంబంధించిన వివరాలను కలెక్టర్ సుమిత్ కుమార్ సిఎం నారా చంద్రబాబునాయుడుకు వివరించారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం పక్కాగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లాలో 2,11,628 మంది రైతులు అర్హత కలిగి వుండగా, ఇందులో ఇప్పటి వరకు 2,04,971 మంది రైతులు ఇకెవైసీ పూర్తి చేశారని, మరో 6,644 మంది రైతుల ఇకెవైసి రిజెక్ట్ కావడం జరిగిందని, 13 మంది రైతుల ఇకెవైసి పెండింగ్‌లో వుందన్నారు. ఇకెవైసి ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి ఏడాది ప్రతి రైతుకు 20 వేల రూపాయలు ఆర్థిక లబ్ది కలుగుతుందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఆర్థిక సహాయం అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదిలో మూడు విడతలుగా మొత్తం 20 వేల రూపాయలు అందుతుందన్నారు. మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఆగస్టు 2వ తేదీ ప్రతి రైతుకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాలల్లో అన్నదాత సుఖీభవ ప్రారంభ కార్యక్రమంను చేపట్టడానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలన్నారు.

ఆధ్యాత్మిక నగరంలో ఒకేసారి వాడే

ప్లాస్టిక్ నిషేధంపై యుద్ధమేదీ!?

ప్రభాతవార్త-తిరుపతి:

స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకేసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్‌తో క్యాన్సర్ వస్తోందని, దీన్ని పూర్తిగా నియంత్రించాలని ఆదేశాలిచ్చారు. ఇదీ కార్యరూపంలో అక్టోబర్2కి అమలుకావాలని సూచించినా ఇప్పటికీ దీనిపై తిరుపతి జిల్లా అధికారులు,నగరపాలకసంస్థ అధికారుల్లో అవగాహన కల్పించడంపై కనీస ఏర్పాట్లు జరగడంలేదు. దీనివల్ల తిరుపతినగరంలో చాలావరకు డ్రైనేజీ కాలువల్లో ఒకేసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ నీళ్లసీసాలు, ఆహారం తినే ప్లేట్లు, స్పూన్లు, శీతలపానీయాల సీసాలు, ఒక్కసారి వాడే ప్లాస్టిక్ వస్తువులు, సంచులు,స్ట్రాలు, కప్పులు,సీసాలు,ఆహారప్యాకింగ్ వంటివి యధేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. చాలావరకు తిరుపతి నగరంలోని దుకాణాల్లో వీటితోనే వ్యాపారం చేస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో పూర్తిగా ప్లాస్టిక్ వినియోగం నిషేధం విజయవంతంగా అమలవుతోంది. ఇదే విధానాన్ని తిరుపతినగరంలో అమలుచేయాలని సిఎం మదిలో మాట. వాతావరణం కలుషితమై పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ వస్తువులు వినియోగం పూర్తిగా నిషేధిద్దామని ఆయన స్పష్టం చేయడం విదితమే. క్యాన్సర్ రావడానికి కారణమవుతున్న ఒకేసారి వాడే ప్లాస్టిక్‌ను ముందుగా నిషేధించాల్సిన అవసరం ఉందనేది సర్కార్ యోచన. తిరుపతిలో వెయ్యికిపైగా చిన్నచిన్న దుకాణాలు, హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, ఇతరత్రా దుకాణాల్లో చాలావరకు ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్ కవర్లు వాడకం ఉంది. ఒకేసారి వాడే వాటిని రీసైక్లింగ్ చేయలేకపోవడం, ఎక్కువ కాలం భూమిలో కలవకుండా కలుషితం అవుతుండటంతో సమస్యలు వస్తున్నాయి. డ్రైనేజీ కాలువల్లో ఇవన్నీ పేరుకుపోయి వర్షమొస్తే నీరుకూడా నిలచిపోతోంది. వీటి వినియోగాన్ని నిషేధించడం ఎంతవరకు సాధ్యమనేది చూడాలి.

కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా

ఖాళీగా ఉన్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం

వెంకటగిరి, జూలై 31, ప్రభాతవార్త

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కోరం లేక వాయిదా పడింది. 31వ తేదీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నెల్లూరుకు వస్తున్నారని వైసీపీ కౌన్సిలర్లను ఎవర్ని వాళ్లనేయకుండా ఆప్యాయందుకే ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమావేశాన్ని ఏర్పాటు చేయించారని వైసీపీ కౌన్సిలర్లు మండిపడ్డారు. మున్సిపాలిటీలో చైర్పర్సన్ తో సహా అందరూ వైసిపి వారు ఉండడంతో ఎవరు హాజరు కాకపోవడం వల్ల కోరం లేనందున వాయిదా పడింది. కౌన్సిలర్లు అందరూ జగన్ పర్యటనకు వెళ్లారు. మున్సిపల్ సమావేశానికి మూడో వార్డు కౌన్సిలర్ పొట్టేళ్ల ప్రభావతి, ఏడవ వార్డుకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి మాత్రమే హాజరయ్యారు. జరుగుతుందని చైర్పర్సన్ నక్క భానుప్రియ ద్వారా అధికారులు కౌన్సిలర్లకు అజెండా కాపీని పంపారు. ఈ సమావేశానికి వైసీపీ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఎవరూ హాజరు కాలేదు. చైర్ పర్సన్ నక్క భానుప్రియ కూడా సమావేశానికి హాజరు కాలేదు. నెల్లూరులో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన ఉన్నందున కౌన్సిలర్లు అందరూ అక్కడికి వెళ్లినట్లు తెలిసింది. 31వ తేదీ సమావేశం నిర్వహించాలని అధికారులు ఎమ్మెల్యే సూచన మేరకు తేదీ ఖరారు చేసినట్లు వైసిపి వారు ఆరోపిస్తున్నారు. సమావేశానికి వైసిపి వారు హాజరు కాకపోవడం విచారకరమని కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అత్యవసర సమావేశం అని అజెండా కాఫీ పంపి చైర్ పర్సన్ హాజరు కాకపోవడం సరైన పద్ధతి కాదని తెలిపారు. అయితే సమావేశానికి అధికారులందరూ హాజరయ్యారు. కమిషనర్ వెంకటరామిరెడ్డి సమావేశానికి హాజరై కౌన్సిలర్లు రానందున కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

మార్గదర్శులు స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు

- సక్రమంగా అన్నా క్యాంటీన్ల నిర్వహణ - సంతృప్తి స్థాయి పెంచేలా ఉద్యోగుల విధులు
- కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

చిత్తూరు, జులై 31 ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పి4 కార్యక్రమంలో మార్గదర్శులు స్వచ్ఛంధంగా భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేర్కొన్నారు. అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరిలు హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ పి4 కార్యక్రమంలో మార్గదర్శులను భాగస్వాములు చేయడానికి వారిపై ఒత్తిడి తీసుకురావద్దని, వారికి వారే స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చేయాలన్నారు. ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా విధులు నిర్వహించాలన్నారు. అలాగే అన్నా క్యాంటీన్లు నిర్దేశించిన సమయంలో తెరిచి నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు క్యాంటీన్ల ఆవరణలో పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్టిలో వుంచుకుని గ్రామాలు, పట్టణాల్లో సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ ఈ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ పి4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛంధంగా పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణలో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రణాళిక కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

ప్రధాన ఆలయ రాజగోపురాలు, ఆలయాలకు రంగులు వేస్తున్న కార్మికులు

కాణిపాకం, జూలై 31 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 27 నుండి ప్రారంభం కానున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంభందించి దేవస్థానం ఏర్పాట్లను ప్రారంభించింది. దేవస్థానంలో ఈనెల 27 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతిఏటా 21 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. బ్రహోత్సవాల నిర్వహణకు కేవలం 27 రోజుల వ్యవధి మాత్రమే వుండడంతో ఆలయ అధికారులు ఏర్పాటును ప్రారంభించారు. ఈ మేరకు ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలకు రంగులు వేయడం, ప్రధాన ఆలయంలో రంగవల్లులు తీర్చిదిద్దడం వంటి పనులను చేపట్టారు. ముఖ్యంగా గతంలో ప్రధాన ఆలయ రాజగోపురాలకు ఆగమ శాస్త్ర ప్రకారం రంగులను వేస్తున్నారు. మిగిలిన ఏర్పాట్లును సకాలంలో పూర్తి చేయడానికి ఆలయ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ఎస్ఆర్ పురంలో ఓ ప్రైవేటు డైరీ రీజినల్ మేనేజర్

అనుమానస్పద మృతి

కొండల్‌గౌడ్ (ఫైల్‌ఫోటో)

కొండల్‌గౌడ్ మృతదేహం

శ్రీరంగరాజపురం, జులై 31 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలంలో ఓ ప్రైవేటు డైరీలో రీజినల్ డైరీ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించే కొండల్‌గౌడ్(35) గురువారం తెల్లవారుజాము ఎస్ఆర్ పురం మండలం ఎస్ఆర్ పురం గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో మృతదేహమై కన్పించాడు. ఎవరైనా హత్య చేసి తోసివేశారా! లేక అతనే ప్రమాదవశాత్తు జారి పడి బావిలో మృతి చెందాడా! అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాలు ఇలా వున్నాయి. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహబూబ్‌నగర్ మండలం సంగమ్మపల్లి గ్రామంకు చెందిన జగయ్య కుమారుడు కొండల్‌గౌడ్ గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోని కార్వేటినగరం మండలం కొల్లాగుంట గ్రామంలో నివాసం వుంటూ పాలసముద్రం మండలంలోని ఓ ప్రైవేటు డైరీలో రీజినల్ డైరీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొండల్‌గౌడ్ మంగళవారం రాత్రి ఎస్ఆర్ పురం మండలం పెద్దకొండపల్లి వద్ద వున్న డైరీ సెంటర్‌లో తన విధులు నిర్వర్తించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో అంకనపల్లి గ్రామం సమీపంలో వున్న ఓ వ్యవసాయ బావిలో పడినట్లు తెలుస్తోంది. కొండల్‌గౌడ్ రాత్రిలో దారి తెలియక వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు జారి పడిపో యాడా! లేక ఎదైనా కారణంతో ఎవరైనా హత్య చేసి కొండల్‌గౌడ్‌ను వ్యవసాయ బావిలో పడివేశారా! అనేది తెలియడం లేదు. ఈ మేరకు బుధవారం స్థానికులు వ్యవసాయ బావిలో మృతదేహం పడివుండటంతో గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు మృతదేహంను బావి నుండి వెలుపలికి తీసి కొండల్‌గౌడ్ మృతదేహంను గుర్తించి సమాచారంను ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు. ఆపై మృత దేహంను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కుటుంబసభ్యులు అనుమానస్పద మృతిగా అనుమానం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కార్వేటినగరం ఇన్స్ పెక్టర్ హనుమంతప్ప కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ వెంకటేశ్వర్లు

తిరుపతి కలెక్టరేట్, జూలై 31 ప్రభాతవార్త ః

జిల్లాలోని ఎఫ్‌పీఓలు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని అధిక ఆదాయం గడించాలని వారికి బ్యాంకుల రుణాలు, సబ్సిడీ ద్వారా ఆధునాతన వ్యవసాయ యంత్రాలు అందించి అన్ని విధాలుగా సహకారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్‌లో ఆయన జేసీ శుభం బన్సల్, రైతు ఉత్పత్తి దారుల సంస్థల అభివృద్ధి కోసం జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటి సమావేశం, అగ్రిస్టాక్ వర్క్‌షాపును వ్యవసాయ శాఖ మండల, డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వ్యవసాధికారి ఎస్. ప్రసాదరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి బి. దశరథరామిరెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి రవికుమార్, ఎల్‌డీఎం రవికుమార్, సునీల్ డీడీఎం నాబర్డ్ సతీష్‌కుమార్, జిల్లా సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారి , ఏపీఎంఐపీ శ్రీనివాసులు, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, కేవీకే రాస్, జగదీష్, రీజనల్ మేనేజర్ ఎస్ఎఫ్ఏసీ, ఎం. భాస్కరయ్య, డీటీసీ, డీఆర్‌సీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

అర్చనాభిషేకాలతో హోరెత్తిన వైష్ణవీదేవి ఆలయం

చౌడేపల్లి, జూలై 31 ప్రభాతవార్త

అర్చనాభిషేకాలతో పుదిపట్ల స్వయంభు వైష్ణవీదేవి ఆలయం దద్దరిల్లింది. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధానార్చకురాలు ప్రత్యేకించి అర్చనాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. శ్రావణంలో వైష్ణవీదేవిని పూజించటం వల్ల లోకంలో అందరికీ మంచి జరుగుతుందన్న వేదపండితులు మాటతో వివిధ ప్రాంతాల వారు ఆలయానికి వచ్చి ముడుపులు చెల్లించుకొన్నారు. ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి తీర్థ ప్రసాదాలందించాడు.

శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతరకు 5న చాటింపు...

ఆగస్టు11, 12 ,13 తేదీల్లో జాతర

4లో

వారాంతపు లక్ష్యాల మేరకు ఇళ్ళ నిర్మాణాలు

- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, జులై 31 ప్రభాతవార్త:

వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ పూతలపట్టు, జిడినెల్లూరు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వివిధ దశల్లో వున్న ఇళ్ళ నిర్మాణాలు, లేఅవుట్లను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించాలని ఆదేశించారు. అలాగే రోజు వారి లక్ష్యాలు నిర్దేశించుకుని విధులు నిర్వహించి పురోగతి సాధించాలన్నారు. లబ్దిదారులను ప్రోత్సహించి ఇళ్ళ నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలన్నారు. విద్యుత్, మంచినీరు, మురికికాలువలు, అప్రోచ్ రోడ్లు వంటి సామూహిక మౌళిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలన్నారు. ఫేస్ అథంటికేషన్, స్టేజ్ అప్‌డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా చేయాలన్నారు. ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెలకు రెండు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించాలని ఆదేశించారు. అలాగే నెలకు వివిధ దశల్లో వున్న నాలుగు ఇళ్ళ నిర్మాణాల పనులు వేగవంతం చేయాలన్నారు. అలాగే అప్రోచ్ రోడ్లు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సరఫరా కోసం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తనకు నివేదికలు అందిస్తే ఆ పనులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇళ్ళ నిర్మాణాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. హౌసింగ్ అక్కరలేని లబ్దిదారుల జాబితాను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. పూతలపట్టు నియోజకవర్గంలో 10,348 ఇళ్ళు మంజూరు కాగా ఇందులో 14.20 కోట్ల రూపాయల ఖర్చుతో 7,896 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి అయ్యాయని, 2,217 ఇళ్ళ నిర్మాణాలు వివిధ ధశల్లో వున్నాయన్నారు. అలా జిడినెల్లూరు నియోజకవర్గంలో 10,740 ఇళ్ళు మంజూరు అయితే 14.54 కోట్ల ఖర్చుతో 8,057 నిర్మాణాలు పూర్తి అయ్యాయని, 2,454 నిర్మాణాలు వివిధ దశల్లో వున్నాయన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఇఇలు రాఘవయ్య, యోగమత్యనాయుడు, హౌసింగ్ ఎఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు ఘనం: ఆచరణే ప్రశ్నార్థకం

ఏడేళ్ళ క్రితం శంకుస్థాపన: తునాతునకలైన పునాది రాయి .. అర్థాంతరంగా ఆగిన ట్రీట్‌మెంట్ ప్లాంట్, మొదలేకాని పైప్‌లైన్

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అమృత పథకంలో 2018లో కేంద్ర ప్రభుత్వం వంద కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో నేటి ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి సమక్షంలో జలవినాయక ఆలయం సమీపంలో గొప్ప బహిరంగ సభను నిర్వహించిన శిలాఫలకం వేసారు. అమృతపథకంలో కొన్ని నిధులు రాగా అయ్యలనాడు చెరువు ఆధునీకరణ పేరుతో కేటాయించి నిధులు చాలవని మున్సిపల్ కార్యాలయంలో చెట్టు నాటుకున్నారు. నాడు వేసిన శిలాఫలకం తునాతునకలై ఎంజిఎం ఆవరణలో పడి ఉంది. ఇక ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిధుల కొరతతో ఆగిపోయింది. నీటిని మళ్ళించే పైప్ లైన్ పనులకు శ్రీకారమే చుట్టలేదు.ఇదీ శ్రీకాళహస్తిలో అమృతపథకం కథా కమామీషు

అర్థాంతరంగా ఆగిన ట్రీట్‌మెంట్ ప్లాంట్, శిథిలమౌతున్న భవనం, తునాతునకలైన శిలాఫలకాలు

శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తున్నాయి.అయితే ఆదిలో నాయకులు చూపే శ్రద్ధ తరువాత చూపటం లేదు. ఈ నేపథ్యంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా,శాసనసభ్యుడుగా కేంద్రం నుంచి నిధులు సాదించారు. ముఖ్యంగా కకేంద్రం నుంచి బీడుభూముల అభివృద్ధి పథకంలో కోట్లు నిధులు సాదించారు. అలాగే 2018లో పురపాలకసంఘ శాఖ మంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు గా ఉన్నపుడు మున్సిపాలిటిల అభివృద్ధి అమృతపథకాలను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మున్సిపాలిటికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రూ.100కోట్లు మంజూరు చేయగా మొదటి దశలో 25 కోట్లు మంజూరు చేసారు. ఈ నిధులతో పట్టణంలోని మురికి నీటిని పైప్‌లైన్ల ద్వారా మళ్ళించి శుద్ధి చేసి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతుల పంటలకు అందించాలన్నది లక్ష్యం. ఈనేపథ్యంలో 2018 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తాము చూసినఅభివృద్ధి జనాలకు తెలియటానికి బహిరంగ సభను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఇక్కడ శిలాఫలకం వేసారు.

ప్రభుత్వం మారింది.పథకం అటకెక్కింది:

2019లో ప్రభుత్వం మారింది. గతంలో పథకాలు పూర్తి చేయటానికి బదులు ఆటకెక్కించారు.శ్రీకాళహస్తిలోని మురుగునీటిని పైప్‌లైన్ల ద్వారా అర్ధనారీశ్వరుని గుడి సమీపంకు మళ్ళించి అక్కడ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలన్నది ప్రతిపాధన. రూ.25కోట్లుతో చేపట్టిన పథకంలో తరువాత వచ్చిన నాయకుడు కాంట్రాక్టర్‌లో ఒప్పందం కుదుర్చుకున్నారు. పనుల నిర్వహణకు అనుమతించారు. అయితే కాంట్రాక్టర్ ఆ ఐదేళ్ళు పనులు చేపట్టక నానబెట్టారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆదే పరిస్థితి. రూ.5కోట్లతో ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను చేపట్టారు. అయితే ఈ పనులు అర్థాంతరంగా ఆగిపోయి గోతులు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ భవనం నిర్మించారు.కానీ అదిశిథిలావస్థకు చేరుకుంటుంది. పట్టించుకునే దిక్కులేదు.ఈ పనులను పబ్లిక్ హెల్త్ శాఖ చేపట్టింది. కాంట్రాక్టర్ అయితే తమకు బిల్లుల చెల్లింపు లేదంటూ పనులు ఆపివేసారు.

పైప్‌లైన్ ఊసే లేదు.

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుటకు అప్పటి కేంద్ర ప్రభుత్వం 'అమృతపథకాన్ని'ప్రవేశ పెట్టింది. అయితే ఈ పథకం తమదంటే తమదంటూ గొప్పలు చెప్పుకున్నారు.కానీ ఆచరణలో పనులు ఆగిపోతే ఏనాయకుడూ పట్టించుకోలేదు.ఈ పథకానికి సంబంధించి ప్రస్తుత శాసనసభ్యునికి సమగ్ర అవగాహన ఉంది. కాబట్టి పరిశీలించాల్సి ఉంది. ఇక్కడ పైప్‌లైన్ రూ.20కోట్లు పని కానీ ఏడేళ్ళు గడచినా ఇప్పటి వరకు పట్టించుకునే లేదు. పథకాలు ఇలా ఉంటే ఏరీతిన పట్టణాలు బాగుపడునోయ్ అంటూ పరిశీలకులు చెవులు కొరుక్కుంటున్నారు.

30లక్షలతో బలిజ కమ్యూనిటీహాలుకు ప్రహరీగోడ

కుప్పం, జూలై 31 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ పరిధి పలార్లపల్లి వద్ద కాపు బలిజ కమ్యూనిటీ భవనం ప్రదేశంలో ముప్పై లక్షల రూపాయల నిధులతో ప్రహరీగోడ నిర్మాణంకు గురువారం ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలోనే కాపు బలిజలకు సిఎం చంద్రబాబునాయుడు రెండెకరాలకుపైగా స్థలం కేటాయించారన్నారు. త్వరలోనే కమ్యూనిటీ హాలు నిర్మాణంకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, బలిజ సంఘం అధ్యక్షుడు గోపీనాథ్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ డా॥ సుధీర్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సోమశేఖర్, కన్నన్, బలిజసంఘం నేతలు మంజునాథ్, వెంకటేష్, ప్రభాకర్, సత్యేంద్రశేఖర్,ఆర్యుగం, చలపతి, డికెపల్లి మణి, బాబు, ఉమాపతి, హర్ష ధర్మతేజ, జనసేన నరేష్, బిజెపి తులసినాథ్, మహిళా నేతలు అనసూయ, తిరుమగళ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి సిఎం చంద్రబాబు కృషి

కుప్పం, జూలై 31 ప్రభాతవార్త

మహిళల అభ్యున్నతికి సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద చిరు వ్యాపారాల మహిళలకు రాయితీతో ప్రభుత్వం తరపున ఇ - సైకిళ్లను ఇరవై మంది మహిళలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి మహిళకు ఈ సైకిళ్లను రాయితీతో రూ 9400లకే అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకుని ఆర్థికంగా బలోపేతం చెందాలని సూచించారు. అన్ని విధాలా మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో ఎపిఎం చంద్రశేఖర్, తెలుగుమహిళ అధ్యక్షురాలు వసంతమ్మ, మాజీ సర్పంచ్ వల్లెప్ప, మహిళలు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా స్ప్రేయింగ్.. బ్లీచింగ్ పనులు

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

కుప్పం, జూలై 31 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ పరిధిలో వాతావరణం మారిన దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రావు తెలిపారు. మున్సిపాలిటీలోని 25 వార్డుల్లో నిత్యం కాలువల్లో చెత్త చెదారాలు తొలగించడంతో పాటు దోమలు, లార్వాలు ఉండకుండా మలాథియాన్ మందును పిచికారీ చేయిస్తున్నట్లు తెలిపారు. అలాగే బ్లీచింగ్ పౌడర్‌ను సైతం కాలువల వెంబడి చల్లి దోమల నివారణకు తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఎంపిటిసి సెగ్మెంట్‌కు మూడు నామినేషన్లు

రామకుప్పం, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని మణింద్రం ఎంపిటిసి సెగ్మెంట్‌కు గాను గురువారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో లక్ష్మీకాంత్ తెలిపారు. మణింద్రం గ్రామం కు చెందిన విశాలాక్షి, అత్తికుప్పంకు చెందిన అరుణ తెదేపా అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. అలాగే ఆకందగానిపల్లికి చెందిన అర్పిత వైకాపా తరపున నామినేషన్లు వేశారు. కాగా నామినేషన్ల దాఖలుకు శుక్రవారం సాయంత్రం ఐదు గంటల దాకా గడువు ఉంది.

పేట ఉత్సవాల గోడ పత్రికలు ఆవిష్కరణ

శ్రీకాళహస్తిరూరల్,జూలై 31 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల పోస్టర్లను గురువారం ఊరందూరు గ్రామంలో ఎంఎల్ఏ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని పాపానాయుడుపేటలో వెలసిన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో 155వ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారని, ఇది ఎంతో ప్రతిష్టాత్మకమైనదన్నారు. ఆహ్వాన పత్రికలను రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు,శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కాసరం రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ ఎస్ బత్తెయ్యనాయుడు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహకకార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డిని కలసి ఆహ్వాన పత్రికలను అందించారు.

నిరుపేదల ఆకలి తీర్చటమే పవన్ లక్ష్యం

శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త

సమాజంలో నిరుపేదల ఆకలిని తీర్చటమే లక్ష్యంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దొక్కాసీతమ్మను ఆదర్శంగా తీసుకున్నారని ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల అభివృద్ధి చైర్మెన్ ఉమ్మడి చిత్తూరుజిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ అన్నారు. గురువారం ఇక్కడి ఆర్‌టిసి బస్టాండు ఆవరణలో జనసేన నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఎందరో కష్టజీవులు అర్థాకలితో కాలం గడుపుతున్నారని అలాంటి వారికి ఒక్క పూట అయినా ఆకలి తీర్చటానికి రూపొందించిన పథకం దొక్కాసీతమ్మ అన్నదానం అన్నారు.అన్నదానాన్ని 55 వారాలుగా నిర్వహిస్తున్న జనసైనికులను హరిప్రసాద్ బినందించారు.ఇక్కడ దీర్ఘకాలంగా ఈ కార్యక్రమాలను పేట బ్రదర్స్ నిర్వహించటం వారిలోని ధార్మికతతకు పవన్‌కళ్యాణ్ మీద గౌరవానికి నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ ను సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

తాగునీటి మోటారుకు మరమ్మతులు

శ్రీకాళహస్తి రూరల్ జూలై 31 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం కుక్కలగుంట పంచాయితీ పాయల్‌సెంటర్‌లో గడిచిన 10 రోజుల నుంచి తాగునీటి ఎద్దడి చోటు చేసుకుంది, ఈ కాలనీకి చెందిన గిరిజనులు మంచినీటి కోసం వ్యవసాయ బోర్లు వద్దకు వెళ్ళి నీళ్ళు తెచ్చుకునే స్థితి ఏర్పడింది. ఈ సమస్యను ఇటీవల ఇక్కడ జరిగిన తొలి అడుగు కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు దృష్టి కి తెచ్చారు. దాంతో ఈ సమస్యను మండల పార్టీ అధ్యక్షుడు స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు.ఇక్కడ మోటార్ మరమ్మత్తులకు గురికావడంతో ఏర్పేడు మండలాధ్యక్షుడు పేరం.నాగరాజనాయుడుకు చొరవతో టిడిపి కార్యకర్త లోకేష్‌వర్మ చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడంతో ఎంపిడిఓకు ఫిర్యాదు చేసి పంచాయితీ కార్యదర్శి పిఎస్‌దీప్తి ఆదేశాల మేరకు మోటారు మరమ్మత్తులు పనులు పూర్తి చేసి తాగు నీటి సమస్యను పరిష్కరించరని గ్రామస్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యానదయ్య,పూడి.మురళీ,బిల్లు యువరాజు, డీలర్ జయశేఖర్,రాజు,మణిరాజులు ఉన్నారు.

సైబర్,డిజిటల్ అరెస్ట్‌ల పై అవగాహన

శ్రీకాళహస్తి రూరల్ జూలై 31 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం పాపానాయుడుపేట పంచాయితీలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేసిన జనసురక్ష కార్యక్రమంలో భాగంగా సైబర్‌క్రైం,డిజిటల్ అరెస్టుల పై ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాని అవగాహన కార్యక్రమాన్ని బ్యాంక్ నిర్వహకులు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో యూనియన్ బ్యాంక్ జోనల్ డిజిఎం సూర్యప్రకాష్ మాట్లాడుతూ పిఎంఎస్‌బివై,పిఎంజెజెబివై,ఏపివై పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వీటి ద్వారా ప్రమాదాలు,సహజ మరణాలు సంభవిస్తే మరణించిన వ్యక్తికి 4 లక్షల రూ ఇన్సూరెన్స్‌ను లబ్దిపొందే అవకాశం ఉంటుందని అన్నారు.అదేవిధంగా ఖాతాదారులకు కెవైసి డాక్యుమెంటులు చాలా ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పాపానాయుడుపేట యూనియన్ బ్యాంక్ శాఖ మేనేజర్ సతీష్,శ్రీకాళహస్తి సిఎస్ఎల్ కౌన్సిలర్స్ చిగురుపాటి కిరన్,డి.వినోద్‌కుమార్,సుప్రియలు పాల్గొన్నారు.

మహాకుంభాభిషేకమహోత్సవంలో తలపా..

శ్రీకాళహస్తి రూరల్ జూలై 31 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం విశాలక్ష్మినగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ విజయ గణపతి దేవాలయ మహాకుంభభిషేక కార్యక్రమాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రోజు రోజుకు పెరుగుతున్న విశాలక్ష్మమ్మ కాలనీలో నూతనంగా అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. కుంబాభిషేక మహోత్సవంలో శ్రీకాళహస్తి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ తలపా.దామోదర్‌రెడ్డి పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో శాంతి సౌ ఖ్యాలను అందించే విధంగా ఆలయాలను ఏర్పాటు చేసుకో వాలన్నారు.ముఖ్యంగా యువత భక్తి వైపు మొగ్గు చూపితే ఎలాంటి చెడుఅలవాట్లకు బానిసకా కుండా ఉంటా రన్నారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల యువజన అధ్యక్షులు నవీన్,ఆంటోని,పురుషోత్తం,మౌలా, పుట్టారెడ్డి,విజయ్, మనోహర్‌లు ఉన్నారు.

2,3 తేదీల్లో ఐరాల ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ వేడుకలు

ఐరాల, జూలై 31 ప్రభాతవార్త:

మండల కేంద్రం ఐరాల జడ్పీ ఉన్నత పాఠశాల ఏర్పాటే 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఈనెల 2, 3 తేదీల్లో పాఠశాల వజ్రోత్సవ వేడుకలను పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈమేరకు ఈనెల 2న ఉదయం 9.30 గంటల తాము ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో వేడుకల ప్రారంభ కార్యక్రమం వుంటుందని తెలిపారు. ఈకార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థులైన ప్రముఖులచే పాల్గొని స్ఫూర్తిదాయక ప్రసంగం వుంటుందన్నారు. అలాగే 3న ఉదయం తిరుపతి అరవింద్ కంటి ఆస్పత్రి వారిచే ఐరాల ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిభిరం, బెంగుళూరు శ్రీశంకర్ క్యాన్సర్ ఆస్పత్రి వారిచే ఐరాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు వుంటుందని తెలిపారు.

మరణం తరువాత జీవితం

అవయవ దానంపై అపోలో హెల్త్ క్లబ్ అవగాహన

చిత్తూరు, జులై 31 ప్రభాతవార్త:

ఒక మనిషి మరణం తరువాత అతని అవయవాలు మరొకరికి జీవితం ఇవ్వగలదని అపోలో యూనివర్సిటీ ఫిజియోథెరపీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఎల్ రమ్యకృష్ణ, అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం అధ్యాపకులు పిఎం రెడ్డిలు పేర్కొన్నారు. చిత్తూరు అపోలో యూనివర్సిటీ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాల, పిసిఆర్ జూనియర్ కళాశాలల్లో అవయవ దానంపై 'అంగ్‌దాన్-జీవదాన్' అనే థీమ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అపోలో యూనివర్సిటీ ఫిజియోథెరపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఎల్ రమ్యకృష్ణ, అలైడ్ హెల్త్ సైన్సెస్ అధ్యాపకులు పిఎం రెడ్డిలు మాట్లాడుతూ అవయవదానం అంటే కేవలం శరీర భాగాలను ఇవ్వడం మాత్రమే కాదని, అది ఒక కొత్త జీవితం అందించే దానం అన్నారు. సమాజంలో దీనిపై చైతన్యం పెరగాల్సిన అవసరం వుందన్నారు. అపోలో మల్టీ ఆర్డర్ రీ-ప్లానిటేషన్‌లో దేశవ్యాప్తంగా ముందంజలో వుందన్నారు. ఫ్యాక్టల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హసీనా నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనందంతో శేషజీవితం

- సిపిఓ కార్యాలయ ఎడి సాంబశివారెడ్డి పదవి విరమణ సభలో కలెక్టర్

చిత్తూరు, జులై 31 ప్రభాతవార్త:

37 సంవత్సరాల సుదీర్ఘకాలం విధులు నిర్వర్తించి గురువారం పదవి విరమణ పొందిన జిల్లా ప్రణాళిక విభాగం కార్యాలయ ఎడి సాంబశివారెడ్డి శేషజీవితం ఆనందంగా గడపాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆకాంక్షించారు. ప్రణాళిక విభాగం ఎడిగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సాంబశివారెడ్డిని కలెక్టర్ సుమిత్‌కుమార్ సత్కరించి మాట్లాడుతూ విధి నిర్వహణలో సాంబశివారెడ్డి సేవలు చిరస్మరణీయమని, విధుల్లో చేరిన కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగా వుంటూ విధులు నిర్వహించడం సాదారణ విషయం కాదన్నారు. ఇక మీ ప్రయాణం సుఖ సంతోషాలతో సాగాలని తాను మనస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

5న టీ తాగుతూ చర్చించుకుందాం

- జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు శివయ్య

చిత్తూరు, జులై 31 ప్రభాతవార్త: రాష్ట్ర ఎపి ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి ఆగస్టు 5వ తేదీ టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు శివయ్య అన్నారు. జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ కార్యాలయంలో గురువారం జరిగిన నాయకుల సమావేశంలో అధ్యక్షుడు శివయ్య మాట్లాడుతూ రాష్ట్ర సంఘ అధ్యక్షులు సూర్యనారాయణ పిలుపు మేరకు జిల్లాలో ఈ కార్యక్రమంను 3 నెలల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం ఉద్యోగులకు సంబంధించి ఒక సమస్యను చర్చించి ఆ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి సంఘ నాయకులు ప్రయత్నిస్తారన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు డి.నరేష్‌బాబు, కోశాధికారి దేవకుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి.బాలాజీరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జిఎస్ చలపతి రెడ్డి, జాయింట్ సెక్రటరీలు హరిప్రసాద్, మనోజ్‌కుమార్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ పేట ఎస్ఐగా నాగసౌజన్య బాధ్యతలు స్వీకరణ

చిత్తూరు, జులై 31 ప్రభాతవార్త:

బిఎన్ఆర్ పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా శుక్రవారం నాగసౌజన్య బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నాగసౌజన్యను ఇటీవల ఎస్పీ మణికంఠ చందోలు బిఎన్ఆర్ పేట పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా బదిలీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె బిఎన్ఆర్ పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా చర్యలు తప్పవన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

పలమనేరుటౌన్, జులై 31 ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని ఎస్ఐ లోకేస్ వాహనదారులను హెచ్చరించారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీని ఎస్ఐ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ మేరకు ఎస్ఐ వాహనదారుల లైసెన్సు, రికార్డులను తనిఖీ చేశారు. నిబంధనలు మీరి వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకుంటామని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు శిక్ష తప్పదన్నారు.

పార్టీ పటిష్టతకు కమిటీలు కీలకం

చౌడేపల్లి, జూలై 31 ప్రభాతవార్త

పార్టీ పటిష్టతకు గ్రామ కమిటీలు కీలకమని వైకాపా మండలాధ్యక్షుడు గౌడప్పగారి నాగభూషణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్దయల్లకుంట్ల, కొండయ్యగారిపల్లి, 29ఎ.చింతమాకులపల్లి, పుదిపట్ల పంచాయతీల్లో వైకాపా గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వీటితో పాటు అనుసంధాన కమిటీలు మహిళా విభాగం, విద్యార్థి తదితర కమిటీలను ఎన్నుకొన్నారు. అనంతరం కమిటీల యొక్క విధి విధానాలను తెలియజేసారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఆదేశాల మేరకు కమిటీలను ఏర్పాటు చేయడంతోపాటు కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలుపుతున్నట్లు వివరించారు. మిద్దింటి శంకరనారాయణ, రుక్మిణమ్మ, నరసింహులయాదవ్, సుధాకర్‌రెడ్డి, జంగాలపల్లి రమణ, రవిచంద్రారెడ్డి, షంషీర్, కరణంవారిపల్లి గిరి, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

-ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు,జూలై 31,ప్రభాతవార్త:

గంగవరం మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గంగవరం తహసీల్దార్ రేఖకు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సూచించారు. నూతనంగా గంగవరం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రేఖ గురువారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ మేరకు గంగవరం మండలంలో అధికంగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆమెకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బజాజ్ ఫిన్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

గంగవరం,జూలై 31,ప్రభాతవార్త:

మండలంలోని ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బజాజ్ ఫిన్‌సర్వ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు నైపుణ్యాబి. వృద్ధిపై శిక్షణా కార్యాక్రమం నిర్వహించారు. ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ రామకృష్ణ మాట్లాడుతూ బజాజ్ ఫిన్ ప్రోగ్రామ్ ద్వారా బ్యాంకింగ్,ఇన్సూరెన్స్, క మ్యూనికేషన్లతో పాటు స్కిల్‌లపై తమ కంపెనీ 96 గంటల పాటు శిక్షణ అందించామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు తమ సంస్థ ద్వారా సర్టిఫికెట్లు ప్రధానం చేశామన్నారు.కరస్పాండెంట్ ఎం.వి. ఆర్ రెడ్డి,ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ,శిక్షణ నిపుణులు సుబాష్,శ్రీకృష్ణ,రామక్రిష్ణ,రాధాకృష్ణలు పాల్గొన్నారు.

ఐరాల ఇన్‌చార్జి ఎస్సైగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

ఐరాల, జూలై 31 ప్రభాతవార్త: ఐరాల పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి ఎస్సైగా వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఐరాల ఎస్సైగా పనిచేస్తున్న నరసింహులు కాణిపాకం ఎస్సైగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కల్లూరు ఎస్సై విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లును ఇన్‌చార్జి ఎస్సైగా నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్వర్వులు జారీ చేశారు. ఈమేరకు ఆయన గురువారం ఐరాల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఎంజి రామభద్ర

చిత్తూరురూరల్, జూలై 31 ప్రభాతవార్త:

రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఎంజి రామభద్రను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి ఆనంద్‌సూర్య ప్రకటన విడుదల చేసారు. విజయవాడ సత్యనారాయణపురంలో జరిగిన ఆర్ బిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియామక పత్రంను రామభద్ర అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామభ్రద మాట్లాడుతూ సంస్థ యొక్క విధి విధానములకు అనుగుణంగా బాధ్యతలను నిర్వహిస్తూ కులఅభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విశేష ప్రతిభ

చిత్తూరురూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణం పివికెయన్ ప్రభుత్వ కళాశాలలో సమాచార హక్కు చట్టం అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచారని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. జీవన్‌జ్యోతి తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రమని, విద్యార్థులు ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన పుత్తూరు ప్రభుత్వడిగ్రీ కళాశాల విద్యార్థిని సి లావణ్యకు ప్రథమ బహుమతి, పాకాల కళాశాల విద్యార్థిని ఎస్‌కె జాస్మిన్‌కు ద్వితీయబహుమతి, వక్తృత్వ పోటీలలో పుత్తూరు కళాశాల విద్యార్థిని టి వరలక్ష్మీకి ప్రథమ బహుమతి, పివికెయన్ కళాశాలకు చెందిన కె ఆజయ్‌కు ద్వితీయ బహుమతిలను అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఐక్యఎసి కోఆర్డినేటర్ హరిప్రసాద్, అధ్యాపకులు జయచంద్రుడు, చెన్నకేశవులు, వెంకటేశన్, ఈశ్వరబాబు, రాధాక్రిష్ణ, అమృత, కోటీశ్వరరావు, రెడ్డిభాషా, జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల భద్రత ఏర్పాట్లు పరిశీలన

పుంగనూరు రూరల్, జూలై 31, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బ్యాంకులు, ఏటీఎంల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీఐ సుబ్బరాయుడు, సీసీ కెమెరాల అమలు, సెక్యూరిటీ గార్డులు, అలారం వ్యవస్థల పనితీరుపై వివరాలు సేకరించారు. ఇటీవల దేశవ్యాప్తంగా బ్యాంకు దొంగతనాల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల డబ్బు సురక్షితంగా ఉండేందుకు అన్ని బ్యాంకుల్లో సమగ్ర భద్రతా చర్యలు తప్పనిసరి అని పేర్కొన్నారు. తగిన ఏర్పాట్లు లేని బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేస్తామని వెల్లడించారు.

సమాచార హక్కుపై స్పందించడం నేర్చుకోవాలి

పుంగనూరు రూరల్, జూలై 31, ప్రభాతవార్త

ప్రభుత్వము ప్రభుత్వ శాఖల వద్ద నుంచి ఎవరైనా సమాచారాన్ని పొందే హక్కు చట్టం కల్పించిందని, దానిని అధికారులు గుర్తించి స్పందించడం నేర్చుకోవాలని ఆర్టిఐ నిబంధనలు పాటించాలని ఎంపీడీవో లీల మాధవి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి అధికారుల సమావేశం జరిగింది. రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఈ సమావేశంలో ఎంపీడీవో లీలా మాధవి అధికారులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. పౌరులకు తమ హక్కుల పరిరక్షణలో ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. అధికారులు చట్టంలోని నిబంధనలను పాటిస్తూ పారదర్శకతతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్

తిరుపతి డివిజన్

ఇంటర్ అడ్మిషన్ల గడువు మళ్లీ పొడిగింపు

తిరుపతి విద్య జూలై 31 ప్రభాత వార్త జిల్లాలో ప్రభుత్వ, హైస్కూల్ ప్లస్, ఎయిడెడ్,రెసిడెన్షియల్, సోషియల్ వెల్ఫేర్, మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాల గడువును ఈనెల 11 వ తేదీ వరకు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసిందని ఆర్ ఐ ఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని జూనియర్ కళాశాలలో పలు కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్లకోసం విద్యార్థులు నేరుగా అయా కళాశాలను సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అకడమిక్ పుస్తకాలతో పాటు ఎంసెట్,నీట్ మెటీరియల్స్ ను ఉచితంగా పంపిణీ చేసి నాణ్యమైన విద్యను అందిస్తోందని తెలిపారు. కాగా ఇప్పటికే పలు మార్లు అడ్మిషన్ల గడువు పొడిగించినా కొన్ని కళాశాలలో సింగిల్ డిజిట్ ప్రవేశాలు జరగడంతో ప్రభుత్వం గడువును మరో సారి పొడిగించింది.

23 కోట్ల పెట్టుబడిదారుల మైలురాయిని అధిగమించిన ఎన్ఎస్ఈ

తిరుపతి విద్య జూలై 31 ప్రభాత వార్త నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ ఈ) జూలై 2025లో మరో కీలక మైలురాయిని అధిగమించిందని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక ట్రేడింగ్ ఖాతాల సంఖ్య 23 కోట్లు (230 మిలియన్లు) దాటిందని ఆ సంస్థ చీఫ్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ కృష్ణన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్ ఎస్ ఈ ఏప్రిల్ 2025లో 22 కోట్ల మార్కును దాటిన, కేవలం మూడు నెలల్లోనే సాధించిన పురోగతి. అదే సమయంలో, ప్రత్యేక రిజిస్టర్డ్ పెట్టుబడిదారుల సంఖ్య 11.8 కోట్లు (జూలై 28,2025 నాటికి) గా ఉందన్నారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తాజా గణాంకాల ప్రకారం,ఒకే పెట్టుబడిదారుడు బహుళ బ్రోకర్ల వద్ద ఖాతాలను కలిగి ఉండగలుగుతున్న నేపథ్యంలో, దేశవ్యాప్తంగా బహుళ క్లయింట్ కోడ్లు నమోదయ్యాయి.మొదటి పది రాష్ట్రాలు కలిపి మొత్తం ఖాతాల్లో 75 శాతం వరకు వాటాను కలిగినట్లు వెల్లడించారు.

జాతీయ స్థాయిలో ఎస్వీడబ్ల్యూ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి విద్య జూలై 31 ప్రభాత వార్త

చత్తీస్ గడ్ రాష్ట్రం వసంత్ విహార్ బిలాస్పూర్లోని బత్రాయ్ ఇండోర్ స్టేడియం వేధికగా గత నెల 26 నుంచి 29వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి గ్రాప్లింగ్ (కుస్తీ) పోటీలలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు బంగారు, వెండి, కాస్య పతకాలను సాధించారు.జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థినులను ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి గురువారం అభినందించారు.ఇదే స్ఫూర్తితో కళాశాలలకు, టీటీడీ సంస్థకు మరింత పేరుప్రతిష్టలు తేవాలని విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కోచ్ సాయి సమితిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు సౌమ్య బంగారు,కాంస్య పతకాలు సాధించగా, ఆర్ లావణ్య వెండి పతకం,ఆర్ దీపిక, శశిరేఖ,పూజశ్రీ,వైష్ణవి కాంస్యం పతకాలు సాధించారు.

ఉద్యోగ విరమణ ఓ అరుదైన అనుభూతి

తిరుపతి విద్య జూలై 31 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో గురువారం విశ్వవిద్యాలయంలో పనిచేసి పదవీ విరమణ చేసిన 67 మంది బోధనేతర ఉద్యోగులకు సన్మానం జరిగింది. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు సంయుక్తంగా ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి బోధన, బోధనేతర సిబ్బంది రెండు కళ్లు వంటివారని అన్నారు.అనేక రకాల కారణాలతో 2022 నుండి పదవీ విరమణ పొందిన వారికి సన్మానం జరగలేదని గురువారం గతంలో,నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు గౌరవంగా సత్కరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది అధ్యక్ష , కార్యదర్శులు శ్రీధర్, సుబ్రమణ్యం,డిప్యూటీ రిజిస్ట్రార్ చంద్రయ్య, సునీత విశ్వవిద్యాలయ బోధన,బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ రిజిస్ట్రార్లుగా పలువురి నియామకం

తిరుపతి విద్య, జూలై 31 ప్రభాతవార్త

ఎస్వీయూలోఏఏఓలుగా పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు అసిస్టెంట్ రిజిస్ట్రార్లుగా తిరిగి పదవులు పొందారు. ఈ సందర్భంగా ఎస్వీయూ వీసీ, రిజిస్ట్రార్ పదోన్నతులు పొందిన ఉద్యోగులను అభినందించారు. ఇందులో జితేంద్ర నాయక్, మహమ్మద్ రఫీ, కవిత,వెంకటరమణ,విజయ్కుమార్, సురేష్ కుమార్, లోకనాథం ఉన్నారు.

చెంచన్న కోలుకోవాలి: రాజకీయాల్లో పాల్గొనాలి

శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త

మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచన్న త్వరగా కోలు కోవాలని రాజకీయాల్లో మళ్ళీ పాల్గొనాలని మాజీ శాసనసభ్యుడు ఎస్సివి నాయుడు అన్నారు. గురువారం ఆయన తిరుపతిలోని సంకల్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచురెడ్డిని పరామర్శించారు.ఈ సందర్భంగా చెంచన్నకు అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సివి నాయుడు మాట్లాడుతూ 1975 నుంచి రాజకీయాల్లో చెంచన్న రాణించారన్నారు. రాజకీయాల్లో నిబద్ధత కల్గిన నాయకుడుగా రాణించారని వివరించారు. న్యాయవాదిగా ఎందరికో న్యాయ సహాయం కల్పించారన్నారు.శాసనసభ్యుడుగా జవాబుదారి తనంతో వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా వారి తమ్ముడు తాటిపర్తి ఈశ్వరరెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తాటిపర్తి రవీంద్రరెడ్డిలతో చెంచన్న త్వరలో కోలుకుంటారని ఆశాభావం వ్యక్తంచేసారు

ఎస్సి బాలురకు బస్సు సదుపాయం కల్పించండి

శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని ఎస్సి హాస్టల్ నుంచి విద్యార్థులు పాఠశాలకు

కి దేవస్థానం నర్సింగ్ పాఠశాల బస్సును ఏర్పాటు ళహస్తీశ్వరాలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి ర్యార్థులు ప్రతి రోజూ పాఠశాలకు వెళ్ళాలంటే రవాణా కులు డెప్యూటి ఇఓకు వినతి పత్రం సమర్పించారు. షత్ బాలుర ఉన్నత పాఠశాలకు వెళ్ళాలంటే సుమారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. అందమైన భవనం,సకల సదుపాయాలతో ఉన్న హాస్టల్లో విద్యార్థులు రవాణా సౌకర్యాలు లేక చేరటానికి సుముఖత చూపటం లేదని వివరించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే హాస్టల్లో విద్యార్థుల్లేక మూతపడే దుస్థితి చోటు చేసుకుందన్నారు. స్కిట్ నర్సింగ్ కళాశాల బస్సును నడుపుతందని అయితే ఉదయం, సాయంత్రం పాఠశాల వరకు విద్యార్థులను వదలటానికి అవకాశం కల్పించాలని కోరారు.ఈ మేరకు జిల్లా సహాయకార్యదర్శి కోగిలి మునిచంద్రు,ప్రముఖులు శివ,అభి,జయప్రకాష్‌లు వినతి పత్రం అందించారు.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి!

శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త

మనిషి జీవితంలో విద్యార్థి దశ కీలకమని పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలని శ్రీకాళహస్తి డివైయస్పి నరసింహమూర్తి పిలుపు నిచ్చారు.పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ శ్రీ చైతన్య బ్రాంచిలో గురువారం ఇన్వెస్టర్ కార్యక్రమాలకు డివైయస్పి నరసింహమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ చైతన్యలో చదువుకునే విద్యార్థులకు ప్రతి ఏడాది అవగాహన కోసం 'క్యాబినెట్ ఎన్నికలు ' నిర్వహించి చైతన్యవంతుల్ని చేస్తున్నారని ఇది అభినందనీయం అన్నారు. ఎన్నికలు,ఫలితాలు, నాయకులు, అసెంబ్లీ ఇలా శిక్షణ ఇచ్చారు.విద్యార్థులు చిన్న వయస్సులోనే నీతి నిజాయితీలతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రిన్సిపల్ రూపాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవటంలో ముఖ్యపాత్రను పోషిస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సత్కరించి గ్రీన్ఇండియామిషన్‌లో భాగంగా మొక్కను ఇచ్చారు. ఏజెంట్ సురేష్ డీన్ త్రివేణి, కల్పన,శ్రీహరి, సురేష్‌రెడ్డి, సుబ్రమణ్యం, భాను, సునీల్ తాజ్,మేఘన తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం అరచేతిలో స్వర్గం:కూటమిలో అన్ని వడ్డింపులే

తొట్టంబేడు జూలై 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో,కేంద్రంలో అధికారం కోసం ప్రజలకు అరచేతిలో స్వర్గాన్ని చూపిన కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అధికారం చేపట్టిన తరువాత వడ్డింపులతో ప్రజల నడ్డి విరుస్తున్నారని గురువారం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మహాసభల్లో నాయకులు శివమెత్తారు.నియోజక వర్గఇన్ చార్జి జనమాల గురవయ్య ముఖ్యఅతిథిగా హాజరుకాగా మండల ఇన్‌చార్జి రుద్రపాక శ్రీనివాసులు అధ్యక్ష తన సమావేశం నిర్వహించారు.ఈ సభలో ఈ నెల 3 నుంచి 5 వరకు సూళ్ళురుపేటలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల.గురవయ్య తెలి పారు.ఈ సందర్భంగా తొట్టంబేడు మండల సిపిఐ మహాసభ కార్యాలయంలో రుద్రపాకు.శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనమాల.జనమాల గురవయ్య మాట్లాడు తూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోల్,డీజల్,గ్యాస్,నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని సామాన్య ప్రజల జీవనం కష్టతరంగా మారిందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న సూపర్‌సిక్స్ పథకాలు ఇంత వరకు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు.ఈ మేరకు ఆగష్టు 3 నుంచి 5 వరకు సూళ్ళురుపేటలో జరిగే మహాసభలకు పార్టీ కార్యక ర్తలు,వ్యవసాయకార్మికులు, రైతులు,యువనులు,మహిళలు పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుసుని చ్చారు.మండల కార్యదర్శి మించల.శివకుమార్,రేణిగుంట మండల కార్యదర్శి వై.ఎస్.మణి, పట్టణకార్య దర్శి గోపి,ఎఐటియూసి నాయకులు జనార్దన్,మురళి,నరసింహారావు, బత్తయ్య, వెంకట సుబ్బమ్మ, కృష్ణమ్మ, పరుశురాం ,మునికృష్ణ,లక్ష్మి, ధనమ్మ,అమరావతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కల్యాణ వీరభద్ర స్వామి రాజగోపురం కుంభాభిషేక వేడుకలు

సత్యవేడు, జూలై 31 ప్రభాతవార్త: సత్యవేడు పట్టణంలోని శ్రీ కల్యాణ వీరభద్రస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన రాజగోపురానికి మహా కుంభాభిషేక వేడుకలు కన్నుల పండుగగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా రెండో రోజు గురువారం ఆలయంలో ప్రధాన అర్చకులు, ఆలయ ధర్మకర్త ఇందూరు రవికుమార్ ఆధ్వర్యంలో అర్చకులు మల్లికార్జు న్‌ను బ్రహ్మణ్య, యోగేశ్వరయ్య, బాలాజీ, చంద్రశేఖర్, రామ్‌ప్రసాద్, శ్రీనివాసులు, షణ్ముగం, రాజా, గుణశేఖర్, మునిరామయ్య, అయ్యప్ప, ఈశ్వరయ్య, వెంకటేశులు, తదితరుల బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రమంలో గోపుర కలశ ప్రతిష్ట వైభవంగా జరిగింది. రాజగోపురం మహా కుంభాభిషేక వేడుకలను పురస్కరించుకుని సత్యవేడు పట్టణానికి చెందిన గ్రామ పెద్ద జక్కల సోమసుందరం శెట్టి అర్చకుల బృందానికి వస్త్రదానం చేశారు.

దత్తత గ్రామంగా శ్రీహరిపురం ఎస్టీ కాలనీ

విజయపురం, జూలై 31 ప్రభాతవార్త:

మండలంలోని శ్రీహరిపురం ఎస్టీ కాలనీ గ్రామాన్ని దత్తతగా తీసుకుని కనీస సౌకర్యాలు కల్పించనున్నట్లు జిల్లా ఎస్ఈఈ విజయకుమార్ పేర్కొన్నారు. గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఎస్టీ కాలనీలో రోడ్డు, తాగునీరు, వీధిలైట్లు, కాలువలు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, వివిధ సదుపాయాలను కల్పించనున్నట్టు తెలిపారు. అర్హత ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి ఈకేవైసీకి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీహరి, ఎంపీడీవో రాజేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ శివరామకృష్ణ, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తల్లికి వందనం మంజూరైనా ఖాతాలో జమకాలేదు

విజయపురం, జూలై 31 ప్రభాతవార్త:

తల్లికి వందనం మంజూరైనా నా ఖాతాలో మంజూరు కాలేదని మండలంలోని గొల్లకండ్రిగకు చెందిన మంజుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లికి వందనం మంజూరై నెల రోజులు కావస్తున్నా నా ఖాతాలో మాత్రం డబ్బులు పడలేదని, అధికారులను అడిగినా సరైన సమాధానం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బూచివానత్తం సచివాలయ పరిధిలోని గొల్లకండ్రిగకు చెందిన మంజుల కుమార్తె ఇ.తనుశ్రీ నగరి వద్ద కీళపట్టులోని రామూర్తి విద్యాలయంలో 6వ తరగతి చదువుతోంది. పాఠశాలలో నాకు డబ్బులు పడలేదని ప్రధానోపాధ్యాయుడిని అడిగితే మేము వివరాలు కరెక్ట్‌గా పంపామని, మీరు సచివాలయం వెళ్లాలని తెలిపారు. సచివాలయం వెళ్లితే మీ పాపకు డబ్బులు మంజూరైందని, వి.కళావతి పేరిట నగరి కో ఆపరేటివ్‌బ్యాంకులో జమైందని, మాకు సంబంధం లేదని గ్రీవెన్స్ కూడా పెట్టలేమని, బ్యాంకు వారిని సంప్రదించాలని చేతులు దులుపుకున్నారు. బ్యాంకు అధికారులను సంప్రదిస్తే ఈ బ్యాంకులో మీకు ఖాతా లేదని, డబ్బులు కళావతికి పడిందని, మేము ఏమీ చేయలేమని తేల్చి చెప్పి పంపారని కంట తడి పెడుతున్నారు. ఈ విషయమై అధికారులు న్యాయం చేయాలని కోరుతున్నారు.

శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ కృష్ణభగవాన్ ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు

పుత్తూరు రూరల్, జూలై 31 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా కామధేను వాహనంపై శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణ భగవాన్ ఉత్సవ విగ్రహాలతో వైభవంగా విద్యుత్ దీపాలంకరణతో యాదవ్ కుల సంప్రదాయం మేళతాళాలు, వివిధ రకాల కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు, వినోద నృత్యంతో పురవీ ధుల్లో ఊరేగించారు. ఉదయం స్వామివారికి, అమ్మవారికి పుష్పాలంకరణ అలాగే అరుణాధి శ్రీ ద్రౌపదీ అమ్మవారు, జనన స్థలానికి వెళ్లే పూజ హారతి, గైకోను కార్యక్రమం చౌటూరు, పరిసర గ్రామ భక్తాదుల నుంచి పసుపు, కుంకుమ, చీర, సారె కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సుఖ సంతోషాలతో "విశ్రాంత జీవితం"

మీ సేవలు మాకు స్ఫూర్తిదాయకం

చంద్రగిరి, జూలై 31 ప్రభాతవార్త:

సుఖ సంతోషాల నడుమ కుటుంబ సభ్యులతో కలసి విశ్రాంత జీవితాన్ని గడపాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆకాంక్షించారు. చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుకుమార్, హెడ్ ఆఫ్ ది జనరల్ సెక్షన్ డాక్టర్ టి.నరశింహారెడ్డి గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్వీయు రీజియన్ రీజనల్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ ప్రియా 43 ఏళ్ళ సుధీర్ఘ పదవీకాలం చేపట్టిన ఘనత మాకు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్లు బి.నాగేశ్వర్ రావు, విజయభాస్కర్, బెహరా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నిరంతర శ్రమతో వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ పదోన్నతులపై ప్రిన్సిపాల్ స్థాయికి చేరుకుని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా ప్రిన్సిపాల్ తోడ్పాటుతో జనరల్ సెక్షన్ హెడ్‌గా అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ముందుకు నడిపించిన ఘనత నరశింహారెడ్డికి దక్కుతుందన్నారు. అనంతరం వారిని దుశ్శాలువలు, పూలమాలలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కార సన్మానాలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, పేరెంట్స్., బంధుమిత్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు

చంద్రగిరి, జూలై 31 ప్రభాతవార్త: ఆడబిడ్డల ఉన్నతికై మీరు చూపిన దాతృత్వానికి ధన్యవాదాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినుల కొరకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, అమ్మాక్స్ సంస్థ చైర్మన్ డి.ధశరధ రెడ్డి తమ సంస్థ ద్వారా 15 కంప్యూటర్స్, 15 టేబుల్స్, 15 ఛైర్స్ వితరణ చేశాకరు. అదేవిధంగా చంద్రగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు 5 కంప్యూటర్స్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు తరగతి కొరత నేపథ్యంలో మొదటి అంతస్తులో రేకులతో పైకప్పు వేయించాలని కోరారు. గత ఏడాది 800 మంది విద్యార్థినులు కాగా ఈ ఏడాది 900 మంది విద్యార్థినులు వున్నట్లు వివరించారు. అనంతరం దాత దశరథరెడ్డి మాట్లాడుతూ మీ ఉజ్వల భవిష్యత్తుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అయితే తనకు ఒక మాట ఇవ్వాలనీ కోరుతూ 80 శాతం మార్కులు సాధించాలనడంతో విద్యార్థినులు ముక్తకంఠంతో 95 శాతం మార్కులు సాధిస్తామన్నారు. వీలైనంత త్వరగా ప్రతిపాధనలు అందిజేస్తే తరగతి గదుల నిర్మాణానికి సహకారం అందిస్తానన్నారు. అనంతరం విద్యార్థినుల కరతాళధ్వనుల నడుమ దాతను సన్మానంతో గౌరవించగా, కంప్యూటర్లను కళాశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాథ్, ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్, బాలికల కళాశాల అధ్యాపకులు వెంకటరమణ, వి.సి.ప్రసాద్, శ్రీవాణి, రెడ్డివాణి, గౌసుభాషా సంధ్య, సుగుణ, తులసి, ఉషశ్రీ, లావణ్య, సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు ఇంటి వద్దకే రేషన్

చంద్రగిరి, జూలై 31 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాపు డీలర్లు వయోవృద్ధులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు రేషన్ సరుకులను ఇంటి వద్దకే తీసుకువచ్చి అందజేస్తున్నారు. ఈ మేరకు బుధ, గురువారాలలో డీలర్లు సిఎస్‌డిటి డి.సురేంద్ర పర్యవేక్షణలో డీలర్లు చక్రవర్తి రెడ్డి, డీలర్లు వై.సునీత, టి.శోభారాణి, యు.ఉమాహేశ్వరీ తమ ప్రాంతంలో సరుకులను ఇంటి వద్దనే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఎస్‌డిటి సురేంద్ర సరుకులు ఇంటి వద్దకే చేర్చుతున్నారా అంటూ లబ్దిదారులను ఆరాతీశారు. దీంతో లబ్దిదారులు తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇంటి వద్దనే అందజేస్తున్నట్లు వెళ్ళడించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల లబ్దిదారులు డీలర్లకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపితోనే అభివృద్ధి

రామచంద్రాపురం, జూలై 31 ప్రభాతవార్త:

టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని టిఎన్‌టియుసి మండల అధ్యక్షుడు సోము రాయల్ అన్నారు. గురువారం బొప్పరాజుపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని గడపగడపకు తిరిగి వివరించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రతి గడపకు అందజేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఎంఎల్ఏ పులివర్తి నాని సారధ్యంలో చంద్రగిరి నియోజకవర్గం ముందంజలో నిలుస్తుందన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, సిద్ధయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ కమ్మపల్లి మహాభారత ఉత్సవాలకు ధ్వజారోహణంతో ప్రారంభం..!

రామచంద్రాపురం, జూలై 31 ప్రభాతవార్త:

ఎన్ఆర్ కమ్మపల్లి మహాభారత ఉత్సవాలు గురువారం ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. పూజారి హరి ఆచ్చారి వేదమంత్రోచ్చారణల నడుమ ధ్వజస్థంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ద్రౌపథీ అమ్మవారికి ఉత్సవాలను ప్రారంభించారు. భాగవతారిణి జ్యోష్ణ కురు పాండవ జననం హరికథను చక్కగా వినిపించారు.

5న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

తిరుపతి విద్య, జూలై 31 ప్రభాతవార్త జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 5 వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించేందుకు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో జిల్లాలో గూడూరు,సత్యవేడు, పుత్తూరు,చంద్రగిరి, తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు ఆసక్తి గల విద్యార్థులు నేరుగా హాజరు కావచ్చని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

పుత్తూరు, జూలై 31 ప్రభాతవార్త : ప్రస్తుత 2025 – 26 విద్యా సంవత్సరానికి సంబంధించి పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎ (ఎకనామిక్స్), (పొలిటికల్ సైన్స్), బికామ్ జనరల్, బికామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్), బిఎస్సీ (మ్యాథమెటిక్స్), (బోటనీ), (జువాలజీ), (కెమిస్ట్రీ), (ఫిజిక్స్), బిఎస్సీ (కంప్యూటర్ సైన్స్) తదితర కోర్సులు అందుబాటులో వున్నాయని తెలిపారు. కాలేజీలో ఆధునిక ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, వర్చువల్ తరగతి గదులు వుండడం వల్ల విద్యార్థులు ప్రయోగాత్మక విద్యా బోధన పొందగలరని తెలిపారు. డిగ్రీ కోర్సుల్లో చేరాల్సిన విద్యార్థినీ, విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జెరాక్స్ కాపీలు తీసుకుని కాలేజీలో సంప్రదించాలని తెలిపారు. వివరాలకు 9441775347, 8374556441 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

పుత్తూరు సిఐగా శేఖర్‌రెడ్డి

పుత్తూరు, జూలై 31 ప్రభాతవార్త :

పుత్తూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.ఆర్.శేఖర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన కలికిరి సిఐగా పనిచేశారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న సురేంద్రనాయుడు కొన్ని రోజుల క్రితం విఆర్‌కు వెళ్లడంతో శేఖర్‌రెడ్డిని పుత్తూరుకు బదిలీ చేశారు.

నేటి నుంచి ధర్మరాజులస్వామి బ్రహ్మోత్సవాలు

నారాయణవనం, జూలై 31 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలో ప్రసద్ధి చెందిన ద్రౌపతీదేవి సమేత ధర్మరాజులస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రజ

చెయ్యి అడ్డం పెట్టే సూర్యుని, జగన్మోహన్‌రెడ్డిని ఆపలేరు!

వెంకటగిరి, జూలై 31 ప్రభాతవార్త: చెయ్యి అడ్డంపెట్టి సూర్యుని, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనను ఎవరు ఆపలేరు అని వైసిపి ఎన్ని నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నెల్లూరులో జరిగే సీఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు రాం కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గం నుండి భారీగా వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు తరులు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపర్యటన ఆపేందుకు అధికార పార్టీ వారు పోలీసులు చేత ఎన్నో ప్రయత్నాలు చేశారని విమర్శించారు. పార్టీ కార్యకర్తలు నాయకులను కూడా వెళ్ళనీయకుండా పోలీసులు చేత అటకై తెలిపారు. అయితే లక్షలాదిమంది పార్టీ కార్యకర్తలు నాయకులు జగన్ వద్దకు చేరుకున్నారని తెలిపారు. కాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పారు. కలువాయి జెడ్పిటిసి అనిల్ కుమార్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్లు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు ఉన్నారు.

గూడూరు డివిజన్

ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు

సూళ్లూరుపేట, జులై 31 ప్రభాతవార్త: శ్రీహరికోట నుంచి జిఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ గురువారం అభినందించారు. ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్ష రంగంలో మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆమె కోరారు. శాస్త్రవేత్తల సమష్టి కృషితో నిసార్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టి భారతదేశం ప్రపంచ దేశాల్లో తలెత్తుకునే విధంగా చేపడం పట్ల ఆమె వారిని అభినందించారు. భారత ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టి సత్తా చాటిన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఉన్న శ్రీహరికోట కేంద్రంగా ఈ ప్రక్రియను సాధించడం తనకెంతో సంతోషంగా ఉందని చెప్పారు.

పట్టణంలో బ్యాంకులు తనిఖీ చేసిన ఎస్‌డిపిఓ

గూడూరు, జూలై 3, ప్రభాతవార్త: ఎస్‌డిపిఓ గీతా కుమారి గూడూరు 1 టౌన్, 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్‌లతో కలిసి, గూడూరు పట్టణ పరిధిలోని వివిధ బ్యాంక్స్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. బ్యాంకు సిబ్బందితో చర్చించారు. సీసీ టీవీ బ్యాంకు బయట అమర్చిన కెమెరాలు తక్కువ రెసుల్యూషన్ కలిగినవిగా గమనించామన్నారు. వీటిని అధిక నాణ్యత కలిగిన కెమెరాలతో మార్చాలని సిఫారస్సు చేసామన్నారు. ప్రస్తుత అలారం వ్యవస్థ కేవలం ముగ్గురికి మాత్రమే కనెక్ట్ అయి ఉంది. తక్షణ స్పందన కోసం పోలీస్ స్టేషన్‌కి కూడా అనుసంధానించాలని సూచించారు. కొన్ని బ్యాంకులు, ఏటీఎంల వద్ద డే టైమ్‌లో గార్డులు లేకపోవడం గమనించబడింది. తగిన భద్రతా సిబ్బం దిని నియమించాలని సూచించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను బ్యాంకు సిబ్బంది గుర్తించి పోలీస్‌లతో కలసి పరిశీలించాలన్నారు. భద్రతా పరిరక్షణను బలోపేతం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ బ్యాంకులతో సమన్వయంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.

కొక్కుపాడులో పౌర హక్కుల దినోత్సవం

కోట, జులై 31 ప్రభాతవార్త : మండలంలోని కొక్కుపాడు గిరిజన కాలనీలో గురువారం పౌరహక్కుల దినోత్సవాన్ని తహశీల్దార్ కె.జయజయరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్దేశించిన ప్రాథమిక హక్కులను, విధులను వివరించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నూరుశాతం గిరిజన కాలనీల్లో పిల్లలు పాఠశాలలకు వెళ్లాలని సూచించారు. కాగా, ఈ సమావేశానికి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, మత్స్యశాఖ అధికారులు, పోలీసు శాఖ నుంచి అధికారులు హాజరు కాకపోవడంతో ఆ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభాముఖంగా పౌరహక్కుల దినోత్సవానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని చెప్పినా కొన్ని శాఖల అధికారులు పాల్గొనడం లేదన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ అరవింద్, హౌసింగ్ ఏఇ భాస్కర్‌రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎంను సత్కరించిన నేదురుమల్లి

వెంకటగిరి, జూలై 31 ప్రభాతవార్త: మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నెల్లూరుకు వచ్చిన సందర్భంగా వైసీపీ నియోజక వర్గ సమన్వ యకర్త నేదురు మల్లి రాంకుమా ర్‌రెడ్డి కలిసి సత్కరించారు. పలు రాజకీయ అంశాలపై ఇరువురు చర్చించారు. అధికార పార్టీ వారి ఆగడాలు రోజు రోజుకి ఎక్కువ అవుతున్నాయని జగన్మోహన్‌రెడ్డికి నేదురుమల్లి తెలిపారు. పార్టీ కార్యకర్తలు నాయకులు పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సైదాపురం మండలంలో మన పార్టీ కార్యకర్తకు చెందిన నిమ్మ చెట్లను పెరికివేసి ఇబ్బంది పెట్టినట్లు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పాలు చేస్తున్నట్లు తెలిపారు.

నేటి నుండి ఆప్కో మెగా ఎగ్జిబిషన్

వెంకటగిరి, జూలై 31 ప్రభావతవార్త: ఆగస్టు నెల ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అధికారుల సహకారంతో విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని సిల్వర్ జూబ్లీ ఆధ్వర్యంలో మెగా ఆప్కో ఎగ్జిబిషన్, డిస్కౌంట్ సేల్స్ నిర్వహిస్తున్నట్లు ఆప్కో వాణిజ్య అధికారి ఎస్ కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 35 నుండి 50 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిరుపేదల అభ్యున్నతికి సహకరిద్దాం: ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త : సమాజంలో కడుపేదవారున్నారు. కొందరు అవకాశాలు లేక రాణించలేకున్నారని మరి కొందరు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అలాంటి నిరుపేదలను గుర్తించి వారిని అభివృద్ధి పరచుటకు అందరం కృషి చేద్దామని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన జరిగినపి 4 సమావేశంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని భారీ పరిశ్రమల నిర్వాహకులతో ఎంఎల్‌ఏ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన పి4కు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయాలకు అనుగుణంగా ఆదర్శంగా మనం కకూడా ముందుకు వెళ్ళాలని పిలుపు నిచ్చారు. 'నిరుపేదల్లేని సమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రికి అండగా' నిలుద్దామని సూచించారు.ఇదో మహాయజ్ఞం అన్నారు. ముందు చూపు ఉన్న ముఖ్యమంత్రి సమాజం అభివృద్ధికి అన్ని వర్గాలను భాగస్వాములు చేయాలన్నది లక్ష్యంగా వివరించారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో జిల్లాలో మరే ఇతర ప్రాంతాల్లో లేనన్ని పరిశ్రమలున్నాయి. ఒక్కొక్క పరిశ్రమ వేయ్యి మ ందిని దత్తత తీసుకుంటే నియోజకవర్గంలో కనీసం 30వేల మందికి అండగా నిలవచ్చునని రాష్ట్రంలో మనమే ముందంజలో ఉంటామని వివరించారు. ఈ సమావేశంలో ఏపిఐఐసి జనరల్‌మేనేజర్ పాల్గొన్నారు.

శాంతి, భద్రతల విషయంలో ఎవరినీ ఉపేక్షించను : ఎమ్మెల్యే

పుత్తూరు, జూలై 31 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గంలో శాంతి, భద్రతలు సమర్ధంగా అమల య్యేలా చర్యలు తీసుకుంటు న్నట్టు ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ తెలిపారు. శాంతి, భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవరైనా సరే ఉపేక్షిచేది లేదని హెచ్చరించారు. గురువారం పుత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నగరి నియోజకవర్గంలో విచ్చలవిడితనం పెరిగిపోయిందన్నారు. గంజాయి, సారా అక్రమ రవాణా, దోపిడీలు జరిగాయన్నారు. విద్యా కేంద్రంగా వున్న పుత్తూరుకు కొందరు చెడ్డపేరు తీసుకువచ్చారని, విద్యార్థులను జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. కొన్ని రోజుల క్రితం నగరిలో ఎపుడూ లేని విధంగా ఇసుక స్మగ్లింగ్ చేస్తుంటే ఒకేసారి ఏడు ట్రిప్పర్లు పట్టుకున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ఎవరైనా సారాయి, గంజాయి జోలికి వెళితే వారి అంతు చూసే వరకూ నిద్రపోనని హెచ్చరించారు. గత వైసిపి ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాల అమలులో ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పెన్షన్ల పెంపు, ఏడాదికి ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అందరికీ తల్లికి వందనం పథకం కింద ఏడాదికి ఒకొక్క విద్యార్థికి రూ. 13.000 వేలు అందిస్తున్నామని తెలిపారు. ఆగస్టు నెల నుంచి మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. తొలుత మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి.ఎస్.గణేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య తదితర టిడిపి నాయకులు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డిసిసిబి ఛైర్మన్

చిత్తూరు, జులై 31 ప్రభాతవార్త: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించారు. డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధికి చేయూత ఇవ్వాలని కోరారు.

హస్తకళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : చైర్మెన్ పసుపులేటి

శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త: హస్తకళల అభివృద్ధికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు.గురువారం శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మశ్రమం వద్ద నిర్వహిస్తున్న భోనోదయ కలంకారి సంస్థ 15వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరయ్యారు. అతిథులను భానోదయ సంస్థ నిర్వాహకురాలు పాలూరు పద్మావతి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పసుపులేటి హరిప్రసాద మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాధినేత నారా చంద్రబాబు నాయుడు, డెప్యూటి ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు హస్తకళల అభివృద్ధికి ఇతోధిక సహకారాన్ని అందించటానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి తాను శాసనసభ్యుడు కావటం పూర్వ కాల సుకృతం అన్నారు. శ్రీకాళహస్తిలో ఓ లేపాక్షి ఎంపోరియం కావాలని కోరారు. కలంకారి యూనివర్శిటీని ఏర్పాటు చేయాలన్నది అందులో ప్రత్యేకంగా కలంకారి శిక్షణ ఇవ్వాలన్నది తన ఆభిమతం అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీమార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు,జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి,మహేష్, గరికపాటి చంద్ర,కుమార్,ఇర్ల చిరంజీవి,కవిత, పేట చంద్ర తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావంతో ముగిసిన సద్గమయ

తిరుపతి,జూలై 31ప్రభాతవార్త: విద్యార్థులు భక్తిభావం అలవరచుకోవాలని, సనాతన హిందు ధర్మపరిరక్షణపై టిటిడి అధ్యాపకులు బోధించారు. ఐదురోజుల పాటు తిరుపతిలోని టిటిడి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు సద్గమయ శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. పుస్తకప్రసాదాలను విద్యార్థులకు అందించారు.

నూతన స్పాజ్ వితంతు పెన్షన్లు మంజూరు : ఎంపిడివో

వాకాడు, జూలై 31 ప్రభాతవార్త : మండలంలో 12 సచివాలయం పరిధిలో 5319 నూతన ఎన్టీఆర్ భరోసా స్పాజ్ వితంతు పెన్షన్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. 2,27,69,500 రూపాయల నగదు మంజూరైనట్లు తెలిపారు. వాకాడు మండలం నందు 107 స్పాస్ పెన్షన్‌ల రూ. 4,28,000 కొత్తగా మంజూరు చేసారు. స్పాస్ పెన్షన్లు ఆగస్ట్ 1న వీరికి పెన్షన్ రూ. 4 వేలు నగదు పంపిణి చేస్తామని తెలిపారు. సచివాలయ సిబ్బంది పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేస్తారని చెప్పారు. ప్రతినెలా ఒకటో తేదీ పెన్షన్లను అందజేస్తున్నామని వివరించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఓ

కోట, జులై 31 ప్రభాతవార్త : కోటలోని ఎఎస్‌పురం ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఇఓ-1 శిరీష తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో రాజీ పడకుండా ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆమె వెంట ఎంఇఓ-2 మస్తానయ్య ఉన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎంఇఓ:

కోట మండల విద్యాశాఖ అధికారిగా శిరీష గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె పెళ్లకూరు హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసిన ఆమె పదోన్నతి పదోన్నతిపై కోట మండల విద్యాశాఖ అధికారి-1గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఇన్‌ఛార్జ్ ఎంఇఓ-1 శైలజ ఓజిలికి వెళ్లిపోయారు.

కోటలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

కోట, జులై 31 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కోటలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు జలీల్ అహ్మద్, షంషుద్దిన్, దారా సురేష్ గురువారం ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ వేణుని కోరారు. గతంలో ఇక్కడ ఉన్న ఆధార్ కేంద్రాన్ని తొలగించారని చెప్పారు. దీంతో ప్రజలు ఆధార్ కేంద్రం కోసం వచ్చి వెనుతిరిగి వెళుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే ఆధార్ కార్డును ప్రభుత్వం తప్పనిసరి చేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. తిరిగి ఆధార్ కేంద్రాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు.

స్వామిత.. ఇక రెండో విడత గ్రామాల సర్వే

కోట, జులై 31 ప్రభాతవార్త: పల్లెల్లోని గ్రామ కంఠాల్లో పక్కాగృహాలు, ఇతర నిర్మాణాలు, ఖాళీ స్థలాలకు ఆస్తి యాజమాన్య హక్కు పత్రాలు ఇవ్వాలని కేంద్రం నాలుగేళ్ల క్రితమే ఆదేశించింది. అందుకుగాను స్వామితకు శ్రీకారంచుట్టింది. ఒక విడత సర్వే ప్రక్రియ పూర్తయింది. రెండో విడత ఆగస్టు 1వ తేదీ నుంచి చేపట్టి మూడు నెలల్లో పూర్తి చేయాల్సి ఉందని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ వేణు చెప్పారు. ఆ మేరకు పంచాయతీ, సచివాలయ కార్యదర్శులకు, సర్వేయర్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలిపారు.

బ్యాంకుల భద్రతపై సమావేశం

సూళ్లూరుపేట, జులై 31 ప్రభాతవార్త: సూళ్లూరుపేట, తడ పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న వివిధ బ్యాంకుల భద్రతపై సంబంధిత బ్యాంకుల మేనేజర్లతో స్థానిక సిఐ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. బ్యాంకుల్లో భద్రతపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశంపై చర్చించారు. ఎలాంటి భద్రత వ్యవస్థ ఉంది, ఇతర భద్రత చర్యలు ఎలా తీసుకోవాలని సిఐ మురళీకృష్ణ బ్యాంకు మేనేజర్లకు సూచించారు. నైట్ సెక్యూరిటీ, బ్యాంకుల వద్ద వాచ్‌మెన్లను ఏర్పాటు చేసుకోవడం తదితర కార్యక్రమాలు బ్యాంకు వారు చేపట్టాలని తెలిపారు. అలాగే బ్యాంకుల వారు తమ బ్యాంక్‌కు వచ్చిన వారి పట్ల అప్రమత్తతతో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో తడ ఎస్ఐ కొండప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన స్పాజ్ వితంతు పెన్షన్లు మంజూరు : ఎంపిడివో

బాలాయపల్లి జూలై 31 ప్రభాతవార్త: మండలంలో 99 నూతన ఎన్టీఆర్ భరోసా స్పాజ్ వితంతు పెన్షన్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో డీజే వినీల్ కుమార్ తెలిపారు. 3 లక్షల 96 వేలు రూపాయల నగదు మంజూరైనట్లు తెలిపారు. ఆగస్ట్ 1న వీరికి పెన్షన్ రూ.4వేలు నగదు పంపిణి చేస్తామని తెలిపారు. సచివాలయ సిబ్బంది పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేస్తారని చెప్పారు. ప్రతినెలా ఒకటో తేదీ పెన్షన్లను అందజేస్తున్నామని వివరించారు.

ఎంఈఓగా బాధ్యత చేపట్టిన నాగేశ్వరరావు

బాలాయపల్లి, జూలై 31 ప్రభాతవార్త: మండల విద్యాశాఖ అధికారిగా గాజుల నాగేశ్వరరావు బాధ్యత చేపట్టారు. ఆర్ సి పురం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదోన్నతి పై నాగేశ్వరరావు ఎంఈఓ బాధ్యతలు చేపట్టారు. ఎంఈఓ ను ఉపాధ్యాయులు రమేష్ బాబు, దేవేంద్ర, పి.వి.రత్నయ్య, కిరణ్, చెంచు రత్నం యాదవ్ తదితరులు ఘనంగా సత్కరించారు.

ఎల్ఆర్ఎస్ పథకాన్ని వినియోగించుకోవాలి: కమిషనర్

వెంకటగిరి, జూలై 31 ప్రభాతవార్త: పట్టణవాసులు లేఔట్లలో రిజిస్ట్రేషన్స్ రెగ్యులర్ చేసుకునేందుకు ఎల్లారెస్ పథకాన్ని వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. లేఅవుట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు రాష్ట్ర పురపాలక శాఖ జీవో విడుదల చేసిందని తెలిపారు. ఈ సంవత్సరం జూన్ నెల 30వ తేదీకి ముందు అనాధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఉంటే ఈనెల 26వ తేదీ నుండి 90 రోజుల్లోపు ఎల్ఆర్ఎస్ వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకొనిక్రమబద్ధీకరణ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

సెంట్ మేరీస్ కళాశాల విద్యార్థులతో ఎస్‌డిపిఓ

గూడూరు, జూలై 31 ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని సెంట్ మేరీస్ కళాశాలను ఎస్‌డిపిఓ గీతా కుమారి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి కార్యరకమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాలు, మహిళా చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పిఓసిఎస్ఓ చట్టం, శక్తి యాప్ ఉపయోగం, 112 నెంబర్ యొక్క ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్ట్ 12న బిజెపి చీఫ్ పర్యటన విజయవంతం చేద్దాం

తిరుపతి రవాణ, జూలై 31ప్రభాతవార్త: రాష్ట్రరాజకీయాల్లో బిజెపి ప్రత్యామ్నా యంగా ఎదగాల్సి ఉందని, ఇందులో భాగంగానే ఆగస్ట్ 12న రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తిరుపతి పర్యటన విజయవంతం చేయాలని బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ కోరారు. గురువారం ఉదయం బైరాగిపట్టెడ కేశవాయన గుంటలో ఆదునీకరించిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆగస్ట్ 12న తిరుపతి జిల్లాలో మాధవ్ పర్యటన విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడమే తమముందున్న లక్ష్యమన్నారు. బిజెపి రాష్ట్రకార్యదర్శులు కోలా ఆనంద్, మునిసుబ్రమణ్యం, టిటిడి బోర్డు సభ్యుడు, బిజెపి రాష్ట్ర అదికారప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ, చంద్రారెడ్డి, ఎస్ఎస్ఆర్ నాయకుడు, కోటేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు బిడి బాలాజీ, డాక్టర్ నరేశ్‌బాబు, డాక్టర్ మునికృష్ణయ్య, అనూషరామకృష్ణ, నరేంద్రరెడ్డి, శేఖర్, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతరకు ముహూర్తం ఖరారు!

ఆగస్టు 5వ తేదీచాటింపు-ఆగస్టు 11, 12 ,13 తేదీల్లో జాతర

రేణిగుంట జూలై 31 ప్రభాతవార్త : అమ్మలగన్న అమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ, ఎంతో పెద్దమ్మ, భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం, రేణిగుంట గ్రామదేవత శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతరకు ముహూర్తం ఖరారు చేసినట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త, శ్రీ గంగమ్మ తల్లి గుడి కమిటీ చైర్మన్ సోలా మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. గుడి ప్రాంగణంలో గురువారం జరిగిన కమిటీ సమావేశంలో జాతర జరిగే తేదీలను ఖరారు చేశారు. ఉభయ చిత్తూరు,తిరుపతి జిల్లాలలో జరిగే అతిపెద్ద జాతరలో రేణిగుంట శ్రీశ్రీశ్రీ గంగమ్మ జాతరకు ప్రత్యేకమైన విశిష్టత ఉంది. కొన్ని దశాబ్దాల కాలంగా జాతరను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. జిల్లా నుండి కాక ఇతర జిల్లాలు రాష్ట్రాల నుండి ఎంతోమంది భక్తులు అమ్మవారి జాతరలో పాల్గొంటారు. ఆగస్టు 5 తేది మంగళవారం జాతరకు చాటింపు వేస్తారు. ఆగస్టు 11 తేదీ సోమవారం రేణిగుంట పట్టణంలో గెరిగె(గరిక) ఊరేగింపు జరుగుతుంది. 12వ తేదీ మంగళవారం జాతరలో ప్రత్యేకమైన రోజు. ఆరోజు దేవాలయంలో నిండుగా నిర్వహణలో పాల్గొంటారన్నారు. కొలువైన అమ్మవారికి శాస్త్రోక్త పూజలు, విశేష అలంకారాలు చేస్తారు. భక్తులు గుడి ప్రాంగణంలో అంబళ్లు పొంగించి, పొంగళ్ళు సమర్పిస్తారు. నడి వీధి శ్రీ గంగమ్మ శూలం వద్ద ప్రత్యేకమైన సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అంబలి పంపిణీ చేస్తారు. అదే రోజు రాత్రి అమ్మవారి విశ్వరూప విగ్రహాన్ని శ్రీ గంగమ్మ స్థలం వద్ద ప్రతిష్టిస్తారు. 13వ తేదీ బుధవారం శ్రీ గంగమ్మ అమ్మవారి విశ్వరూప దర్శన భాగ్యం భక్తులకు కల్పిస్తారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త, కమిటీ చైర్మన్ సోలా మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. కమిటీ సభ్యులు మాజీ సర్పంచి జ్యోతి నారాయణ, విఆర్ రావణన్, సదాశివరెడ్డి, లక్ష్మమిరెడ్డి, సూరి, భాస్కర్, చినబాబు, ప్రేమ్ కుమార్ తదితరులు జాతర

అరగొండ సింగిల్ విండో పాలకవర్గం ప్రమాణ స్వీకారం

తవణంపల్లె, జూలై 31 ప్రభాతవార్త: మండలంలో నూతనంగా నియమితులైన అరగొండ సింగిల్‌విండో (ప్రాథమిక సహకార పరపతి సంఘం) నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం గురువారం నిర్వహిం చ